క్లుప్తంగా

బాలినేనికి ఘన స్వాగతం


బాలినేనికి ఘన స్వాగతం పలుకుతున్న మండల నాయకులు

పెద్దదోర్నాల: కార్తీక మాసం ఆఖరి సోమవారాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఆదివారం సాయంత్రం శ్రీశైల పుణ్యక్షేత్రానికి తరలి వెళ్లారు. మార్గమధ్యంలో పెద్దదోర్నాలలో మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, యర్రగొండపాలెం వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి బాలినేని దంపతులకు స్వాగతం పలికారు. షేక్ అబ్దుల్ మజీద్ సోదరులు బాలినేని దంపతులకు సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం బాలినేని కుటుంబ సభ్యులకు తమ సొంత హరివిల్లు రిసార్ట్స్‌లో అల్పాహారం ఏర్పాటు చేశారు. బాలినేనితో మండల నాయకులు కొద్దిసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో పెద్దారవీడు మండల అధ్యక్షుడు పోలిరెడ్డి కృష్ణారెడ్డి, పెద్దదోర్నాల మండల ఉపాధ్యక్షుడు ఒంటేరు నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, కిరణ్ కిశోర్ కుమార్, షేక్ అబ్దుల్ కరీం, మొద్దు తిరుపతి రావు, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, వల్లభనేని పవన్‌కుమార్, వెన్నా వెంకిరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా జాయింట్ సెక్రటరీ పడిదెపు మస్తాన్, న్యామతుల్లా బేగ్ ఉన్నారు.

కంభంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

కంభం: కంభం, చిన్నకంభం గ్రామాల్లో ఆదివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సంబంధిత శాఖల అధికారులు వివరించారు.

తూర్పుపల్లెలో సీసీ రోడ్డు ప్రారంభం


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే

మార్కాపురం రూరల్: మార్కాపురం మండలంలోని తూర్పుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల నుంచి 20 లక్షల రూపాయలతో తూర్పుపల్లిలో అంతర్గత సిమెంట్ రోడ్డును జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆదివారం ఉదయం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి, జెడ్పీటీసీ నారు బాపనరెడ్డి, ఏఎంసీ చైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, పీఆర్ ఏఈ మోహన్‌రాజ్, తర్లుపాడు ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో పోలేరమ్మకు పూజలు



మార్కాపురం టౌన్: పట్టణ శివారులోని అల్లూరి పోలేరమ్మ ఆలయంలో అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ ప్రజలతోపాటు వేముల కోట, సీతనాగులవరం, రామచంద్రపురం తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు కుంకుమ బండ్లతో వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. మహిళలు అమ్మవారికి చీర, గాజులు సమర్పించారు. ఆలయ సమీపంలోని నాగ శిలలు, పుట్ట వద్ద పూజలు చేశారు. ఈఓ చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

భక్తి శ్రద్ధలతో అయ్యప్ప విళక్కి మహోత్సవం


స్వామివారికి అభిషేకం చేస్తున్న భక్తులు

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం విళక్కి మహోత్సవాన్ని వేలాది మంది భక్తుల అయ్యప్ప శరణుఘోష మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. సుప్రభాత సేవతో మొదలైన పూజలు పది గంటలకు అభిషేకాలు, భజనలతో ముగిశాయి. జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి తదితరులు హాజరయ్యారు. పబ్బతి ప్రశాంత్‌కుమార్, డి.సతీష్, కె.హరీష్, జి.భాను ప్రకాష్ తదితరులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మందిర అధ్యక్ష్య కార్యదర్శులు టి.గోపాల మల్లికార్జున రావు, పి.కృష్ణయ్య ఆధ్వర్యంలో భక్తులకు అన్న వితరణ చేశారు.

కార్తీక వన భోజనాల సందడి


మాట్లాడుతున్న జంకె వెంకటరెడ్డి


బేస్తవారిపేట: కార్తీక వనభోజన కార్యక్రమంలో మహిళల కోలాటం


కోలాటం పంతులును సన్మానిస్తున్న రెడ్డి సంఘం నాయకులు


కంభం: అతిథులను సన్మానిస్తున్న బలిజసేవా సంఘం నాయకులు

మార్కాపురం :కార్తీక మాసం సందర్భంగా మార్కాపురం పట్టణంలోని నరసింహస్వామి కొండ వద్ద ఆదివారం కార్తీక వనభోజనాలు ఉత్సాహంగా జరిగాయి. సగర, ఉప్పర సంఘం ఆధ్వర్యంలో జరిగిన వన భోజనాలకు ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు. అంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. కార్తీక వన భోజనాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్‌పర్సన్ బంగారు రమణమ్మ శీనయ్య, సంఘం గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, అధ్యక్షులు కొప్పుల వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎం. వీరాంజనేయులు, కోశాధికారి మట్టం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. కాగా గౌడ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు నరసింహస్వామి కొండ వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. గౌరవ అధ్యక్షులు ఇల్లూరి రంగస్వామి గౌడ్, అధ్యక్షులు జి. రమణ, కోశాధికారి కె. నాగార్జున, బి. శ్రీనివాసరావు, కె. వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు. కాగా విద్యానగర్‌లోని జ్ఞానసాయి మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన భోజనాల్లో సుమారు 1100 మంది సాయిభక్తులు పాల్గొన్నట్లు మందిర అధ్యక్ష, కార్యదర్శులు రజనీకుమార్, వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. సాయి సత్యవ్రతాల్లో పలువురు భక్తులు పాల్గొన్నట్లు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల అభ్యున్నతికి సహకరించాలి

బేస్తవారిపేట: ఆర్థికంగా అభివృద్ధి చెందిన రెడ్డి కుటుంబ సభ్యులు పేద విద్యార్థుల ఉన్నత చదువులకు సహకరించాలని పలువురు రెడ్డి సంఘం నాయకులు కోరారు. ఆదివారం స్థానిక దరగ రోడ్డులోని పోలేరమ్మ ఆలయ ప్రాంగణంలో రెడ్డి కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక, వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలేరమ్మ ఆలయంలో, కాలేశ్వరస్వామి శివాలయంలో అభిషేకాలు నిర్వహించారు. పిటికాయగుళ్లకు చెందిన రామాంజనేయ మహిళా కోలాటం ఏర్పాటు చేశారు. రెడ్డి సంఘం దాతలను శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్తీక వనభోజన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తాళ్లూరులో...

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలో గల శ్రీగంగా పర్వతవర్ధిని సోమేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం కార్తీక వన భోజనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఆలయం వద్ద గల ఉసిరి వనంలో వనభోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గ్రామస్తులు స్వామి వారికి పొంగళ్ల నైవేద్యం సమర్పించారు. సర్వమాలధారులు, మహిళలు, పిల్లలు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ పూజారులు నుదురుపాటి రమణయ్య, ఉద్దండం రమణయ్యలు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

రెడ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

అర్థవీడు (కంభం): కంభం, అర్థవీడు యోగివేమన రెడ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాగులవరం సర్వ వద్ద కార్తీక వనభోజన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకుడు చేగిరెడ్డి లింగారెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘీయులు ఐక్యంగా ఉంటూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. పేద ఎంబీబీఎస్ విద్యార్థి సి.హెచ్ రాజేశ్వరరెడ్డికి డాక్టర్ గౌతం నాగిరెడ్డి ఉచితంగా ల్యాబ్ ట్యాప్ బహూకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాట కచేరీ, కోలాటం అలరించాయి. రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి, రిటైర్డ్ డీఈ, వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, అర్థవీడు జెడ్పీటీసీ సభ్యురాలు చెన్నువిజయ, సర్పంచులు దండుగ సావిత్రి, నాగిరెడ్డి, నాయకులు గుంటిక సుబ్బారెడ్డి, పిచ్చిరెడ్డి, సబ్బసానిసాంబ శివారెడ్డి, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

దొనకొండ: మండలంలోని పెదన్నపాలెం చెరువు కట్టపై వెలసిన శ్రీవల్లీ సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మండల యాదవ సంఘం సమ్మేళన కార్తీక వన భోజన కార్యక్రమం నిర్వహించారు. అన్ని గ్రామాల్లోని యాదవ సోదరులు కుటుంబ సమేతంగా వన భోజన కార్యక్రమానికి హాజరయ్యారు. మాజీ జెడ్పీటీసీ పులిమి రమణ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎంపీపీ సంఘం అధ్యక్షుడు మేకల హనుమంతరావు, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల రామారావు, రాష్ట్ర సమాజ్‌వాద్ పార్టీ అధ్యక్షుడు పాశం వెంకటేశ్వర్లు, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ యాదవ్, కురిచేడు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ యన్నాబత్తుల వెంకట సుబ్బయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత వారు జ్యోతి ప్రజ్వలన చేసి, శ్రీకృష్ణుడి చిత్రపటానికి పూలమాలలు వేశారు. యాదవ సోదరులు ఐక్యంగా అభివృద్ధి పథంలో నడిచేందుకు తగిన సూచన, సలహాలందించారు. అనంతరం సామూహికంగా భోజనం చేశారు. ప్రతి ఏడాది యాదవ సోదరులు కార్తీక భోజనాలు ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. యాదవ సంఘం నాయకులు బత్తుల వెంకటసుబ్బయ్య యాదవ్, రాచగొర్ల వెంకటయ్య యాదవ్, రాచగొర్ల బోడయ్య యాదవ్, బొరిగొర్ల ఏడుకొండలు యాదవ్, గుమ్మా వెంకటేశ్వర్లు యాదవ్, ఇరిగిబోయిన శ్రీనివాసులయాదవ్, పొన్నెబోయిన మూర్తెయ్య యాదవ్, చెన్నబోయిన సుబ్బారావు యాదవ్, తాల్లూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కంభం చెరువుపై కార్తీక వన భోజనాలు

కంభం: చారిత్రాత్మక కంభం చెరువుపై ఆదివారం శ్రీక్రిష్ణదేవరాయ బలిజసేవాసంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీక్రిష్ణదేవరాయలు మునిమనవడు అన్నయ్యగారి అమరప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పూర్వీకులు చేసిన గొప్పపనులు పుస్తకాల ద్వారా తెలుసుకున్నానని ఈ రోజు ప్రత్యక్షంగా వారిని ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఆరాదించడం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. మా పూర్వీకులు నిర్మించిన చెరువును దర్శించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. చెరువుకట్టపై ఉన్న శ్రీక్రిష్ణదేవరాయలు, వరదరాజమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఆమంచి స్వాములు, మంచాల సాయి సుధాకర్, అర్థవీడు ఎంపీపీ వెంకట్రావు, గిద్దలూరు మార్కెట్‌మయార్డ్ చైర్మన్ ఆర్డీ రామక్రిష్ణ, కంభం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యేలం వెంకటేశ్వరరావు, కాసులపాండు, పులిశ్రీనివాసప్రసాద్, సంకతాల ప్రసాద్ పాల్గొన్నారు.

లోకకల్యాణార్థం మహారుద్రయజ్ఞం

దర్శి: లోకకళ్యాణార్థం అవుల కృష్ణాస్వామి ఆధ్వర్యంలో తాళ్ళూరు మండలం లక్కవరం గ్రామంలోని శ్రీ కాశీ అన్నపూర్ణదేవి సమేత శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆశ్రమంలో మహారుద్ర యజ్ఞం సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ సభ్యులు సానికొమ్ము తిరుపతి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటల నుంచి నాలుగో కార్తీక సోమవారం పురస్కరించుకుని ఈ యజ్ఞం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. నియోజకవర్గంలోని భక్తులందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

ఆనంద ఆశ్రమంలో బహుళ ద్వాదశ వేడుకలు

దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో శనివారం రాత్రి కార్తీక మాస బహుళ ద్వాదశ వేడుకలు మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో వెలసిన అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించారు. పురోహితులు లక్కవరం క్రిష్ణస్వామి మహా రుద్రాభిషేకాలు, కుంకుమ పూజ జరిపారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో మాలా దీక్షాపరులు పాల్గొన్నారు. భైరవానంద స్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.


బొద్దికూరపాడులో పాల్గొన్న గ్రామస్తులు


వనభోజన మహోత్సవంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జెడ్పీటీసీ


దొనకొండ: జ్యోతి వెలిగిస్తున్న ఎంపీపీ ఉషామురళి


దొనకొండ: పూజలో పాల్గొన్న మహిళలు

పాస్టర్ మృతికి మంత్రి సురేష్ నివాళి


విజయకుమార్‌కు నివాళులర్పిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్


మంత్రి సురేష్‌ను సన్మానిస్తున్న నాయకులు

యర్రగొండపాలెం: నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సన్నెపోగు విజయకుమార్ మృతికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆదివారం నివాళులర్పించారు. విజయకుమార్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన గుంటూరులోని ఒక ప్రయివేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందారు. సంఘటన తెలుసుకున్న మంత్రి హైదరాబాద్ నుంచి యర్రగొండపాలెంలోని విజయకుమార్ స్వగృహానికి చేరుకొని ఆయన మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. విజయకుమార్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారని, పాస్టర్ల సమస్యలను తన దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించుకునేవాడని, అటువంటి వ్యక్తి మృతి చెందడం పార్టీ మంచినాయకుడిని కోల్పోయినట్లేనని ఆయన అన్నారు. విజయకుమార్ మృతికి సంతాపం తెలిపినవారిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తి రెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, యర్రగొండపాలెం, త్రిపురాంతకం మండలాల పార్టీ అధ్యక్షులు కె.ఓబులరెడ్డి, ఎస్.పోలిరెడ్డి, శ్రీశైలం దేవస్థానం మాజీ డైరెక్టర్ ఐ.వి.సుబ్బారావు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాష, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎం.ఆదిశేషు, ఏఎంసీ వైస్ చైర్మన్ కె.జయరావు, సర్పంచ్ ఆర్.అరుణాబాయి ఉన్నారు.

మంత్రికి కృతజ్ఞతలు

యర్రగొండపాలెం: పెట్రోలు బంకు మంజూరుకు సహకరించిన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను ఆదివారం ఎస్సీ యువత కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు వారు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. పుల్లలచెరువు మండలంలోని యండ్రపల్లి-మిల్లంపల్లి టోల్‌ప్లాజా మధ్యలో మాజీ సైనికుల కోటాలో ఐటీసీ పెట్రోలు బంకు మంజూరైంది. ఈ బంకును దక్కించుకోవటానికి పలువురు పోటీ పడ్డారు. అయితే మంత్రి సురేష్ జోక్యంతో యండ్రపల్లికి చెందిన మాజీ సైనికుడు సిరివెల్ల ప్రభాకర్‌కు దక్కింది. పెట్రోలు బంకు ఏర్పాటు చేయడం వలన 10 మంది ఎస్సీ యువతకు ఉపాధి లభించినట్లయిందని వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగంగుంట్ల రాములు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు బి.వి.సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చిరదల అశోక్, చిరదల కిరణ్ పాల్గొన్నారు.

నవరత్నాలతో సంక్షేమ విప్లవం

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి


పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, నాయకులు

మార్కాపురం టౌన్: పల్లెల్లో, పట్టణాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల పథకాల అమలుతో సంక్షేమ విప్లవం కొనసాగుతోందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తూర్పుపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని మాలపాటిపల్లిలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గడప గడపకూ వెళ్లిన ఎమ్మెల్యే కేపీ గత నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. అమ్మ ఒడి, ఆసరా, రైతు భరోసా, జగనన్న ఇళ్లు, విద్యా దీవెన తదితర పథకాల ద్వారా లబ్ధిపొందిన వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మహిళలు గడప గడపలో హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నూరు శాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీకి ఓటేసి ప్రభుత్వానికి మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు నారు బాపన్‌రెడ్డి, ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ తోట చందన, తహసీల్దార్ మంజునాథరెడ్డి, ఏఓ శ్రీనివాసరెడ్డి, ఏపీఎం రమేష్, గ్రామ పార్టీ నాయకులు ఓబుల్‌రెడ్డి, అచ్చిరెడ్డి, గాలిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, గంగరాజు, కొలగట్ల శివారెడ్డి, ఎల్.శేఖర్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఏడుగురు జూదరులు అరెస్టు

కురిచేడు: మండలంలోని దేకనకొండ శివారు పొలాల్లో పేకాట శిబిరంపై ఎస్ఈబీ జేడీ టీమ్ ఆదివారం రాత్రి దాడి చేసింది. ఏడుగురిని అదుపులోకి తీసుకుని, 12 బైకులు, రూ.3,79,810 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఎస్పీ మలికాగార్గ్ ఆదేశాల మేరకు శిబిరంపై దాడి చేసినట్లు తెలిసింది.

రాజగోపురాల ప్రాకార నిర్మాణానికి రూ.1.16 లక్షల విరాళం

మార్కాపురం టౌన్: చరిత్ర ప్రసిద్ధిగాంచిన మార్కాపురం శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి నాలుగు రాజగోపురాల ప్రాకారాల నిర్మాణానికి మార్కాపురం పట్టణానికి చెందిన ప్రముఖ ఫార్మసిస్టు కళ్ళెట్టి బాలవెంకట సత్యనారాయణ ఆదివారం 1,16,116 రూపాయలను ఆలయ చైర్మన్ పి.కేశవరావుకు అందజేశారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ.. రాజగోపురాల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని, దాతలు మరింత మంది సహకరించాలని కోరారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత


చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్


సుబ్బారెడ్డికి చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి: అనారోగ్యంతో బాధపడుతున్న దర్శి నియోజకవర్గానికి చెందిన పలువురికి సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ఆదివారం ఒంగోలులో అందజేశారు. కట్టికోట పద్మకు రూ.3.40 లక్షలు, నంబూరి అబ్బులోముకు రూ.3.50 లక్షలు, పాశం వెంకటలక్ష్మికి రూ.6.20 లక్షలు, మొదుల్ల వెంకట సుబ్బారెడ్డికి రూ.6.50 లక్షలు అంజేశారు. ఈసందర్భంగా వారు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే మద్దిశెట్టికి కృతజ్ఞతలు తెలియజేశారు. దర్శి మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతి రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమీన్ బాషా, ముండ్లమూరు ఎంపీపీ సుంకర సునీతా బ్రహ్మారెడ్డి, పట్టణ అధ్యక్షులు కట్టికోట హరీష్, జేసీఎస్ కన్వీనర్ బత్తినేని వెంకటేశ్వర్లు, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు షేక్‌సైదా, కౌన్సిలర్ వీసీరెడ్డి, పాశం జయసింహారావు, నారాయణ పాల్గొన్నారు.

ముండ్లమూరు: మండలంలోని కెల్లంపల్లి గ్రామానికి చెందిన మొదుళ్ల వెంకటసుబ్బారెడ్డికి దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆరు లక్షల యాభై వేల రూపాయల చెక్కును ఆదివారం పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధ పడుతుండంతో వైద్య ఖర్చులకు గాను చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ఒంగోలు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో చెక్కును వెంకట సుబ్బారెడ్డికి అందజేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముఖ్యమంత్రి జగనన్న పేదల పక్షాన నిలబడి సకాలంలో సహాయం చేయడం పట్ల సుబ్బారెడ్డి సీఎంకి కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి, నాయకులు అన్నపురెడ్డి భిక్షాలురెడ్డి, వెంకంబొట్లు పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే జగనన్నే మళ్లీ రావాలి

మార్కాపురం రూరల్: రాష్ట్ర ప్రజలకు మరోసారి మంచి చేసేందుకు జగనన్నను మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తూర్పుపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ.. సచివాలయ పరిధిలో ప్రజలకు డీబీటీ పద్ధతిలో 94.55 కోట్ల రూపాయలను, నాన్ డీబీటీ రూ.25.99 కోట్లు అందించినట్లు వెల్లడించారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వైఎస్సార్ సీపీ పాలనలో చేసిన మంచిని వివరిస్తున్నట్లు తెలిపారు. ముందుగా సంక్షేమ పథకాల పట్టికను, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నారు బాపన్‌రెడ్డి, ఏఓ శ్రీనివాస రెడ్డి, ఏపీఎం రమేష్, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ తోట చందన, సచివాలయాల జేసీఎస్ కన్వీనర్ పొందుగుల శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సత్యనారాయణయాదవ్, పార్టీ నాయకులు ఓబుల్‌రెడ్డి, అచ్చిరెడ్డి, గాలిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, గంగరాజు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ, నాయకులు